

30న చలో రాజమండ్రి

రాయచోటి: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 30న చలో రాజమండ్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు వై.శ్రీనివాసులురెడ్డి, జిల్లా కోశాధికారి ఎం.సుధాకర్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లి రోడ్డులోని ఎపిజిఇఎ కార్యాలయంలో తాలూకా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షులు కె.అర్.సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఆస్కార్‌రావు పిలుపు మేరకు ఈ నెల 30 న రాజమండ్రిలో జరగబోయే కౌన్సిల్ సమావేశానికి భారీ సంఖ్యలో జిల్లా, రాయచోటి తాలూకా నుంచి సభకు హాజరవుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయచోటి తాలూకా అధ్యక్షులు ఒ.సాయి కుమార్, తాలూకా కార్యదర్శి, సుజిత్ డాల్, తాలూకా కోశాధికారి, ఎం.సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్, శ్రీనివాసులు నాయక్, మోహన్ బాబు, జాయింట్ కార్యదర్శి, కె.సదా శివారెడ్డి, హరిప్రసాద్, సావిత్రి, వల్లి సయ్యద్, పుష్పరాజు పాల్గొన్నారు. **కలకడ:** చలో రాజమండ్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పీలేరు కార్యవర్గ ట్రెజరర్ జయరామయ్య పిలుపునిచ్చారు. కౌన్సిల్ సమావేశానికి భారీ సంఖ్యలో పీలేరు తాలూకా నుండి సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కాటేసిన కరెంట్ తీగ

- నలుగురు మృత్యువాత
- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- జిల్లాలోని పిటిఎంలో ఘోరం
- షామియానాకు విద్యుత్ తీగలు తగలడంతో ఘటన
- గృహ ప్రవేశం ఇంట అలముకున్న విషాదం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి



మృతిచెందిన లక్ష్మమ్మ, విజయ్‌ప్రశాంత్

ప్రజాశక్తి - బి.కొత్తకోట

అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం (పిటిఎం)లో ఘోరం జరిగింది. విద్యుత్ తీగలు యమపాశాలై నలుగురిని బలితీసుకుంది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడటంతో వారి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. .పిటిఎం మండలంలోని కానుగమాకులపల్లెలో శుక్రవారం గృహప్రవేశం జరుగుతున్న ఇంటి ముందు వేసిన షామియానాకు ఒక్కసారిగా గాలి రావడంతో విద్యుత్ తీగలు తాకడంతో కరెంటు తీగలు తగలడంతో సంఘటనా స్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. పరిస్థితి విషమంగా ఉన్న నలుగురిని హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రికి తరలించారన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరొకరు మృతి చెందారు. మరి కొంతమందికి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వారందరూ ఒకే కుటుంబానికి చెందిన బంధువులుగా గుర్తించారు. బి.కొత్తకోట మండలం కొత్తపల్లికు చెందిన లక్ష్మమ్మ(70), శాంతమ్మ(48), విజయ్ ప్రశాంత్(25), వడిగలవారిపల్లెకు చెందిన లక్ష్మణ్(53) మృతి చెందారు. విద్యుత్ షాక్‌కు గురైన సుబ్బమ్మ(75),



మృతిచెందిన శాంతికుమారి, లక్ష్మణ్ (ఫైల్‌ఫొటో)

సునీతా (40), సుధాకర్ (48) పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి తిరుపతికి తరలించారు. గృహప్రవేశం వేళ కరెంటు తీగల రూపంలో మృతువు నలుగురిని కబలించడంతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. కానుగమాకులపల్లిలో రోదనలు మిన్నంటాయి. సంఘటనా స్థలాన్ని మదనపల్లి డిఎస్‌పి కె.కేశప్ప పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పిటిఎం పోలీసులు తెలిపారు. మృతులకు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.



ఆస్పత్రిలో మృతదేహాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి : సిపిఎం

మదనపల్లె అర్బన్ : విద్యుత్ షాక్‌లో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. మృతదేహాలను జిల్లా ఆస్పత్రిలో పరామర్శించారు. హడావిడిగా పోస్ట్‌మార్టం నిర్వహించడం, అధికారులు చేసిన హడావిడి చూస్తే అనేక అనుమానాలు వ్యక్తమ వుతున్నాయని తెలిపారు. ఈ సంఘటనపై సమగ్రమైన విచా రణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమ వుతోందన్నారు. మృతులు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రే షియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన వారందరిఇ మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు టి.హరేంద్రనాథ్ శర్మ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు నరహరి సాయం

పిటిఎం మండలంలోని కానుగమాకులపల్లిలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మమ్మ, విజయ్‌ప్రశాంత్ అంత్యక్రియలకు రాజంపేట పార్ల మెంట్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గంటా నరహరి రూ.25 వేలు సాయమందించారు. ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. వక్షిుబుతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



లక్ష్మమ్మ, విజయ్ కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న టిడిపి నాయకులు గంటా నరహరి

బిజెపి మత రాజకీయాలు

దేశ సమగ్రాభివృద్ధికి ప్రమాదం

- లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం
- సిపిఎం-సిపిఐ ప్రచార భేరి ప్రారంభంలో నాయకులు



మదనపల్లె : నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని, కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని సిపిఎం, సిపిఐ నాయకులు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభు త్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక శ్రామిక వ్యతిరేక, అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ప్రచార భేరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి నాయకులు రాజ్యాంగానికి లోబడి ప్రభుత్వాన్ని నడపలేరని, వారు ముస్సోలీన్ భావజాలానికి చెందినవారని, వారు రాజ్యాంగాన్ని మార్చి మనిషిని మనుషులుగా కూడా చూడలేని మనుధర్మశాస్త్రాన్ని రాజ్యాంగంగా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నా ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయ్యాలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం నిర్మాణం, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నోరు మెదపడం లేదని, రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు మూడు కేవలం అధికార దాహంతో బిజెపి ముందు సాగిలబడుతున్నాయే తప్ప రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోవడం లేదన్నారు. మూడు పార్టీలు రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నాయని తెలిపారు. బిజెపి పట్ల వీరి వైకిరి ఏమిటో ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో మూడు పార్టీలు అధికారం కోసం మోడీ జపం చేస్తున్నారని, వీరివల్లా రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏవీ ఎలేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, నాయకులు టి.హరీం ద్రనాథ్‌రెడ్డి, కృష్ణప్ప, తిరుమలరెడ్డి, సూరి, ఓబులేసు, అనసూయ, శోభ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజంపేట అర్బన్ : రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న బిజెపిని దేశం నుండి తరిమికొట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి చిట్వేలి రవికుమార్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి ప్రచార భేరి ప్రారంభించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తెలిపారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ, అమిత్‌షాల నాయకత్వంలో బిజెపి-ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండవలసిన ప్రజలనుధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నదని తెలిపారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ నిరంకుశంగా అణచివేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణదేవరా, సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షులు రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రాజా, నరసింహులు, ఉపాధ్యక్షులు రవి, చలం పాణి నరసింహులు, ఎఐటియుసి నాయకులు నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉపేంద్ర పాల్గొన్నారు.



రాజంపేట : కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

బి.కొత్తకోట: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతీ పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని ఇంటికి సాగనంపి, దేశాన్ని కాపాడుకుందామని సిపిఐ బి.కొత్తకోట మండల కార్యదర్శి సలీం బాషా పిలుపునిచ్చారు. బిజెపి వైఫల్యాలపై వామపక్షాల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రచారభేరి కార్యక్రమం సందర్భంగా మొదటిగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచారభేరి గోడ పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు అష్రఫ్ ఆలీ,తంబయ్యశెట్టి, బాలకృష్ణ, నారాయణ స్వామి, శంకర, గంగులప్ప, గంగాద్రి, సోము, రెడ్డప్ప, మోదీన్ పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ గంగాప్రసాద్

నీటి లీకేజీలు అరికట్టడంలో అలసత్వం తగదు

-మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

నీటి సరఫరా లీకేజీలు అరికట్టడంలో అలసత్వం తగదని వేసవి దృష్ట్యా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ అన్నారు. శుక్రవారం వాటర్ వర్క్ సిబ్బంది మాస్టర్ హాజరు పట్టికను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పైప్ లీకేజీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. పురవీధులలో నీటి సరఫరా జరుగుతున్నప్పుడు సిబ్బంది పర్యవేక్షణ చేసి నీరు వృథా కాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి-సుండుపల్లె రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు రామా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ గిరీషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి నుండి సుండుపల్లి వరకు జరుగుతున్న రెండు వరుసల రోడ్డును పూర్తి చేసి ప్రయాణికులకు ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సుండుపల్లి మీదుగా రాయవరం, పింఛాకు వెళ్లే ఇరుకు రోడ్డు వలన తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. ఆ రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. రాయచోటి నుంచి రాజంపేట వెళ్ళే రోడ్డులో కొత్తరోడ్డు, చెక్ పోస్ట్‌కు సమీపంలో ఉన్న ఇరుకైన రోడ్డు వంతెన, అక్కడే మలుపు వద్ద వాహనాలు నిరంతరం రద్దీగా తిరుగుతుంటాయన్నారు. అక్కడ ప్రమాదాలు జరగకుండా చూసేందుకు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీరబల్లిలో ఉండే మాండవ్య నది వద్ద ఎత్తయినా వంతెన నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు. రాయచోటి నుంచి వీరబల్లి, గడికోట తదితర ప్రాంతాలకు విద్యార్థులు అక్కడ ప్రాంతాలలో ప్రజా అవసరాలకు అనువుగా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సు సర్వీస్లు ఉండాలని కోరారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వంతెనలు వద్ద రోడ్లపై గుంతలు పడి వాహనాలు దెబ్బతిని వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి గ్రామీణ ప్రాంతాలలో ఉండే రోడ్లు, ఆర్టీసీ బస్సుల యొక్క సర్వీసులు పట్ల విద్యార్థులు, నిత్యం ప్రయాణించే ప్రయాణీకులు మారుమూల ప్రాంతాల వారు నిరంతరం పడుతున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు వివరించగా ఆయన ఈ విషయంపై సానుకూలంగా స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెటలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సుంకర మదన్ కుమార్, లోకేష్, శివ కుమార్, రామకృష్న, రెడ్డికుమార్, దినేష్ కుమార్ పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో సిబిఐ దూకుడు

- ఉదయ్ కుమార్‌రెడ్డిని అరెస్టు చేసిన అధికారులు
- గతంలో ఎంపీ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
- మరికొంత మందికి నోటీసులు ఇచ్చే సూచన

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్. వివేకా నందరెడ్డి హత్య కేసు సంబంధించి సిబిఐ దూకుడు పెంచింది. శుక్రవారం ఉదయం గజ్జల ఉదయ్ కుమార్‌రెడ్డిని పులివెందులలో సిబిఐ అరెస్టు చేసిన సమాచారాన్ని ఉదయ్ కుమార్‌రెడ్డి తండ్రికి జయప్రకాష్‌రెడ్డి, న్యాయవాదికి తెలిపారు. తొలుత కడప కారాగారం అతిథి గృహంలో విచారించారు. అనంతరం హైదరాబాద్ సిబిఐ కోర్టుకు తరలించారు. జడ్జి అతనికి 14 రోజులు రిమాండ్ విధించారు. గతంలో ఉదయ్ కుమార్‌రెడ్డిని సిబిఐ అనేక మార్లు విచారించింది. సిబిఐ అధికారి రామ్‌సింగ్ తనను వేధిస్తున్నారని కడప జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టులో పిటిషన్ కూడా వేశాడు. ఉదయ్ కుమార్ తండ్రి ప్రకాశ్‌రెడ్డి వివేకా గాయాలకు కుట్లువేసి కట్టు కట్టినట్టు సిట్ బృందం ప్రాథమిక విచారణలో వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రకాష్‌రెడ్డి దినేష్ నర్సింగ్ హోమ్, డాక్టర్ ఇసి.గంగిరెడ్డి ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తున్నారు. హత్య కేసులో నిందితుడు సునీల్ కుమార్ యాదవ్ బెయిల్ పిటిషన్‌కు సంబంధించి కౌంటర్లో ఉదయ్ కుమార్ పేరును సిబిఐ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. కాల్ డేటా, గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా వివేక హత్య కేసులో ఉదయ్ కుమార్ పాత్రను తెలుసుకున్నట్లు సమాచారం. గతంలో ఉదయ్ కుమార్ కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి దగ్గర కొన్ని రోజులు వ్యక్తిగత కార్యదర్శిగా, అత్యంత సన్నిహితుడిగా ఉండేవాడు. ప్రస్తుతం వేముల మండలంలో మబ్బుచింతలపల్లెలో ఉన్న యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నాడు. సుప్రీంకోర్టు ఆదేశాలతో సిబిఐ అధికారులను మార్చిన తర్వాత మొట్టమొదటిసారిగా సిబిఐ పులివెందులకు వచ్చి ఉదయ్ కుమార్‌ను అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు లోపల ఈ కేసును పూర్తి చేస్తారని తెలుస్తోంది. త్వరలో మరి కొంతమందికి సిపిఐ నోటీసులు జారీ చేసే సూచనలు ఉన్నట్టు సమాచారం. వివేకా కేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చి త్వరలో హత్య కేసులో ప్రమేయం ఉన్న వారిని బయటపెట్టే అవకాశం వున్నట్లు తెలుస్తోంది.



ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఏడుగురు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

- 22 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాలపై గట్టి నిఘా పెట్టి ఏడుగురు స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేశారని ఎస్‌పి అన్బురాజన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న స్మగ్లర్లు తులసి, సతీష్, పారి, ఇమామ్ బాష, వలి, లక్ష్మయ్య, శ్రీనును అరెస్టు చేశారని తెలిపారు. వీరి నుంచి 22.400 కిలోల గంజాయి, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎఎస్‌పి తుషార డూడి, సిఐలు, ఎస్ఐలు, పోలీసులను అభినందించారు. గంజాయి అమ్మిన, కోన్నా, దాచి ఉంచినా, అక్రమ రవాణా చేసినా సహకరించినా అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ప్రజలు తెలియజేయాలని కోరారు. సమావేశంలో ఎఎస్‌పి తూషార డూడి, సిఐలు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఐదుగురు ఎర్రచందనం స్మగ్లర్లు

కడప-పులివెందుల రోడ్డులో ఉన్న పాత సంగట్పిల్లి క్రాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు స్మగ్లర్లను పెండ్లిమర్రి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారని ఎస్‌పి అన్బురాజన్ తెలిపారు. జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మగ్లర్ల నుంచి 23 ఎర్రచందనం దుంగలు, 2 వాహనాలు, సెల్‌ఫోన్లు, రెండు గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో వెంకటేష్, దినేష్, సాయి, రాజశేఖర్, రమణయ్య ఉన్నారని తెలిపారు. ప్రధాన స్మగ్లర్ వెంకటేష్ రెండు సంవత్సరాల నుంచి కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన బడా స్మగ్లర్స్‌తో చేతులు కలిపి అక్రమంగా దుంగలు టయోటా, ఇన్నోవా కారులో తలరించేవాడని చెప్పారు. టాస్క్‌ఫోర్స్ సిఐ నాగభూషణం, సిబ్బంది, రూరల్ సిఐ కె.అశోక్‌రెడ్డి, పెండ్లిమర్రి ఎస్ఐ రాజ రాజేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, స్మగ్లర్లను పట్టుకోవడంలో చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. సమావేశంలో ఎఎస్‌పి తుషార డూడి, సిఐ నాగభూషణం పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా భూములు పంచాలి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

2007 అసైన్‌మెంట్ కమిటీలో పేదలకు నిష్పక్షపాతంగా భూములు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ పేర్కొన్నారు. ఈ నెల 17న బద్వేల్ రెవెన్యూ విడిజనల్ కార్యాలయం ఎదుట నిర్వహించబోయే మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను సుందరయ్య భవన్‌లో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 ఏళ్లుగా పేదలకు భూములు చూపకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. 1700 ఎకరాలు సర్వే చేసి చూపడానికి 16 ఏళ్లు అవసరమా అని ప్రశ్నించారు. డబ్బున్నల్లోకే భూములకు సంబంధించిన సర్వే చేస్తున్నారని విమర్శించారు. భూములు సర్వే చేసి చూపించేవరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గురయ్య, అజయ్, రవి, చిన్నప్ప, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జమ్ జమ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం ఆదర్శనీయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బలరామరాజువీధిలో అత్తర్ జమీల్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా 300 మంది పేద మహిళలకు చీరలు, 300 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలోనూ, ఇతర సమయాలలో జమ్ జమ్ ఫౌండేషన్ వారు పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. కరోనా విపత్కర సమయంలో కూడా జమ్ జమ్ ఫౌండేషన్ వారు అన్నదాన కార్యక్రమాలతో పాటు పలు సేవా కార్యక్రమాల నిర్వహించినట్లు కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పట్టణంలోని ఈద్గా అభివృద్ధికి, వజూ ఖానా నిర్మాణానికి తమ వంతు సహాయం అందించామన్నారు. జమ్ జమ్ ఫౌండేషన్ ఫౌండర్ అత్తరు జమీల్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంగా తమ ఫౌండేషన్ సేవలు నిర్వహిస్తామన్నారు. కరోనా సమయంలో బడుగు బలహీన వర్గాలకు, మైనార్టీలకు అన్నదాన కార్యక్రమాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మున్సిపల్ కౌన్సిలర్లు షబ్బీర్, గౌస్ ఖాన్, జంజం ఫౌండేషన్ సభ్యులు అమీర్ జాన్, ముజీబ్, హబీబుర్ రెహమాన్, కలిలూర్ రెహమాన్, నాయకులు మూసా, కలకడ మియా పాల్గొన్నారు.

25 నుంచి వైవీయూ పీజీ సెమిస్టర్ పరీక్షలు

ప్రజాశక్తి- కడప అర్బన్

వైవీయూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 25 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నిర్వహణాధికారి ఎన్.ఈశ్వరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పిజి కళాశాలలకు ఇదే ప్రణాళిక వర్తిసుందని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో తగిన ఏర్పాటు చేశామని తెలిపారు.

శిల్పారామాన్ని పరిశీలించిన సిఇఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని శిల్పారామాన్ని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.శ్యామ్ సుందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదాన్ని మరింత పెంచాలని చెప్పారు. విద్యుత్ పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. చేతి వృత్తులవారికి స్టాల్స్‌ను 2 నెలలు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగిం చేసుకోవాలని కోరారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : కలెక్టర్


అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాయచోటి

బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష అన్నారు. అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు రాయచోటిలోని పిసిఆర్ కన్వెన్షన్ సెంటర్లో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ గిరీష, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, దళిత సంఘాల నాయకులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో జన్మించిన బిఆర్.అంబేద్కర్ దేశానికి దృఢమైన రాజ్యాంగాన్ని అందించా రన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. విద్యార్థులు, యువత మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకుని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. పేదలు, బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల అభ్యున్నతికి సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అందరి సహకారంతో ఆదర్శ జిల్లాగా మారుస్తామన్నారు.జిల్లా కేంద్రం నడిబొడ్డున ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. అనంతరం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ఎంఎల్ఎ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ల చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, మెమెంటో లు అందించి దుస్సాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జాకీర్ హుసేన్,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివశంకర్, కౌన్సిలర్ షబ్బీర్, గౌస్ ఖాన్,అల్తాఫ్ పాల్గొన్నారు. **కలకడ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కలకడ సిఐ నాగేంద్ర తెలిపారు. మండల కేంద్రమైన కలకల బస్టాండ్ ఆవరణములో 132వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మాల మహానాడు, మాల మహానాడు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మప్ప, మోహన్, పోలీసు సిబ్బంది, మాల మహానాడు అధ్యక్షుడు రజని, గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు ఎన్పి నాగయ్య, నరసరాజ, ఓబులేసు, మాల మహానాడు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు దామోదరం మండల అధ్యక్షులు రెడ్డి కరణ్, ఉపాధ్యక్షులు వెలుగు రెడ్డప్ప ,కార్యదర్శి ఆంజనేయులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు, దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ లీలా మాధవి, పంచాయతీ కార్యదర్శి గిరిధర్ నాయక్, తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిఆర్.మంజుల, ఆర్‌వి రాంప్రసాద్, నిమ్మనపల్లి బస్టాండ్ లో దళిత సంఘాలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాల్లో అధికారుల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. **నందలూరులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ..** బి.ఆర్.అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాటూరు గ్రామపంచాయతీలో హరిజనవాడను అంబేద్కర్ నగర్‌గా నామకరణం చేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కలీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, వైస్ ఎంపిపి అనుదీప్, మాజీ సర్పంచులు శంకర్ రెడ్డి, వేల్పుల లక్ష్మీ దేవి, మాజీ ఎంపిటిసి స్వామి ఎలుమలై, వైసిపి నాయకులు పెనుబాల నాగ సుబ్బయ్య, కాకి చంద్ర, ఆర్ముగం విశ్వనాథ్, నడిపీధి సుధాకర్, అక్కివెంకట రమణ, బలరాం, ఆకేపాటి రమేష్ పాల్గొన్నారు. **కలకడ:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్ నారాయణ, ఎపిఎం రమేష్, సర్పంచ్ ప్యారిజాన్ అలి ఖాన్, సెక్రెటరీ నందిని, జీలాని , మండల సమాఖ్య వారు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** మండలం టౌన్ పాత కోర్టు సమీపంలో జై భీమ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాలరాజు, టీచర్ బేతాపురం రామాంజనేయులు, యువ నాయకులు గంగాధర్, నూకల రవీంద్ర, బిఎస్ఎన్ఎల్ శంకరయ్య పాల్గొన్నారు. **కలికిరి:** బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో అంబేద్కర్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జయరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ నాయకులు బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎస్ఐ లోకేష్ రెడ్డి ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, ఎంపిడిఒ గంగయ్య ఆధ్వర్యంలో, తాహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు యేసు రాజు ఆధ్వర్యంలో, మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గులాబ్జాన్ ఆధ్వర్యంలో, రెడ్డి జెఎసి నాయకుడు పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ధరణి హోటల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. **గుర్రంకొండ :** అంబేద్కర్ జయంతి ఘనంగా మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు నయని జగదీశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఏజ్.అహ్మద్, రెడ్డమ్మ, కొండ చైర్మన్ విజయ్ కుమార్, సాకే చిన్నప్ప, మాజీ సర్పంచ్ సుంకర శేఖర్, దద్దాల హరి ప్రసాద్ నాయుడు, చలమారెడ్డి, మేకల చలపతి, ఎల్లుట్ల మురళి పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలో మరపురానివని ఎంఆర్‌పిఎస్ నాయకులు మల్లికార్జున, వైసిపి బిసి నాయకులు సురేంద్రలు కొనియాడారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మొత్తానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఎంఆర్‌బిఎస్ నాయకులు గోపిదిన్నె మల్లికార్జున, హెడ్‌కానిస్టేబుల్ శంకర్ గోపాల్ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ ఆవరణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఇ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇఇ పి.చెన్నకేశవరెడ్డి, డిఇఇ సతీష్ కుమార్, ఎఇ ఆంజనేయులు, నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, నగర పంచాయతీ సిబ్బంది రాంబాబు, అంజి, శివ, ఆవుల శ్రీనివాసులు హాజరయ్యారు. కార్యక్రమంలో సంకు హరికృష్ణ, సబ్జీ, శ్రీనివాసులు, నక్క మహేష్, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని జ్యోతి చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి కేక్ కట్ చేసి, బాణ సంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బాస్ మండల అధ్యక్షుడు పలక వెంకటేష్,బాస్ నాయకులు సింగన్న, సచిన్, గంగా, వెంకట్, చిన్నా, గోవర్ధన్, భాస్కర్, నరేష్, రవి, చిన్ను, వంశీ, గంగులప్ప, తరుణ్, మాధవ, సబ్జి, పలక గోవిందు, పురుషోత్తం, నరేంద్ర, గణేష్, నక్కా మహేష్ పాల్గొన్నారు. **రామసముద్రం:** అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి రామసముద్రం మండల మాలమహానాడు అధ్యక్షులు అంబరీష్ ఆధ్వర్యంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ కోవిదుడు, విశిష్టమైన చరిత్రకారుడు, ఆర్థిక శాస్త్రవేత్త, అద్భుతమైన రచయిత, తిరుగులేని ఉద్యకారుడు, ప్రజలను కట్టి పడేయగల వక్త, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, మానవతావాది, స్వేచ్ఛా సమానత్వ స్థాపనకోసం తపన పడ్డ,సామాజిక విప్లవకారుడు, స్వాతంత్ర్య భారత తొలి న్యాయశాఖా మంత్రి, రాజ నీతిజ్ఞులు, బోధిసత్వ, మహిళలు, కార్మిక హక్కుల ప్రధాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, ప్రముఖులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. **రామాపురం:** మండల కేంద్రమైన రామాపురంలోని అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణ గౌడ్ నాగేందర్ రెడ్డి, సహదేవరెడ్డి, చాంద్ బాషా, ఎస్సి సెల్ విభాగం కార్యదర్శి వెంకటరమణ దర్బార్ శ్రీనివాసులు, నాగేశ్వరావు, బాలరామ్, బసిరెడ్డి, రాజారావు, గంప, శివయ్య వల్లపు రామానుజులు నగేష్ రవి శంకర్ రెడ్డి పెద్దన్నయ్య పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యరి శంకర్ యాదవ్ ఆదేశాలు మేరకు మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్‌ను కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని టిడిపి నాయకులు షాజహాన్ బాషా ఆధ్వర్యంలో బెంగళూరు రోడ్డు కాలనీ గేటు నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వైవి శేఖర్ నాయుడు, అధ్యక్షులు రామలింగ, రాయలసీమ ప్రదాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **మదనపల్లి యూత్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో..** మదనపల్లి యూత్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఎఆర్ సురేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఎం.మణిసాయి, కరాటే మాస్టర్లు, జోషితరెడ్డి, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


నిమ్మనపల్లి : అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు


కలికిరి : నివాళులర్పిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు


నందలూరు : అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేడా, జడ్పి చైర్మన్


రామసముద్రం : నివాళి అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

38 మంది రక్తదానం

ప్రజాశక్తి-నందలూరు

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్అండ్‌బి బంగ్లా ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 38 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు మేడా విజయ శేఖర్‌రెడ్డి, మాజీ ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు హాజరయ్యారు. రక్తాన్ని సేకరించుటకు కడప రెడ్ క్రాస్ సొసైటీ వారు విచ్చేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్ని పార్టీల వారు, స్వచ్ఛంద సంస్థలు యువకులు, హెచ్ఆర్‌పిసిఐ జిల్లా చైర్మన్ డాక్టర్. వి.డేవిడ్ కళ్యాణి రాజు, జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ చైర్మన్: ఎస్ జుల్ఫీకర్. మండల బిసి సెల్ చైర్మన్. గోపినాథ్ యాదవ్. కోదండ సౌందర్య రాజ్, వేపగుంట అమృతరాజ్. వేపగుంట ప్రకాష్ రాజ్. వేపగుంట సామ్యూల్ ఎనోష్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలిచిన సిఐ

ప్రజాశక్తి-ములకలచెరువు

రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబ సభ్యులు సంతోషంగా పండుగ జరుపుకోవాలని సిఐ సాధిక్ఆలీ అన్నారు. ములకలచెరువులో 60 నిరుపేద ముస్లిం కుంటుబ సభ్యులకు పండుగ జరుపుకోనే స్థితిలో లేని వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ములకలచెరువు సర్కిల్ పరిధిలో ప్రతి ముస్లిం సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలని సిఐ కోరారు. సర్కల్ పరిధిలో పండుగ జరుపుకోలేని నిరుపేదలకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఇందిరాకాలనీ, నల్లగుట్ట తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి ఇళ్ల వద్దకు వెళ్లి సరుకులు అందించారు. ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మానవత్వం చాటుకున్న సిఐ సాదీక్ అలీని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ డివై స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 46 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో విప్రో సంస్థ నిర్వహించిన విప్రో వర్క్ ఇంటిగ్రేటెడ్ లర్నింగ్ ప్రోగ్రాంలో 46 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ ప్రోగ్రాంలో పాల్గొనగా వీరిలో ప్రతిభ చూపిన 46 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. వీరికి రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు వేతనం అందజేస్తారని, దీంతోపాటు జాయినింగ్ బోనస్ గా రూ .75 వేలు అందిస్తారని చెప్పారు. వీరు ఉద్యోగం చేస్తూనే మూడేళ్లపాటు పాటు బిట్స్ పిలానీ యూనివర్సిటీలో ఎంటెక్ చదివెందుకు అవకాశం కల్పిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకులు అభినందించారు.


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

అభాగ్యుల ఆకలి తీర్చడం అభినందనీయం

ప్రజాశక్తి-గుర్రంకొండ

గ్రామీణ ప్రాంతాల్లో సంస్థ సేవలను విస్తృతం చేస్తూ అన్నార్తుల ఆకలి తీర్చాలని ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్ఐ దిలీప్‌కుమార్ అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి స్వయంగా ఆహారం ఫుడ్‌బ్యాంక్‌లో ఉంచి దాన గుణాన్ని చాటుకున్నారు. ఆయనకు హెల్పింగ్ మైండ్స్ బృందం పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా సేవా మార్గాల్లో నడవాలని అన్నారు. గత పదేళ్ల నుంచి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సంస్థ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు. అబూబక్కర్ సిద్దిక్, గుర్రంకొండ ఇన్‌ఛార్జి మొఖద్దర్, ఆబిద్, సభ్యులు రఫీ, కరీం, సాదిక్, మైను, అలిముద్దీన్, షోహైబ్, తకి, నవాజ్, సుహెల్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల కేంద్రంలోని స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో శుక్రవారం ఉదయం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి , నలంద పాఠశాల కరస్పాండెంట్ బాలసుబ్రహ్మణ్యం, మాజీ ఎంపిటిసి చంద్రాయుడు, హెచ్‌పి గ్యాస్ మేనేజర్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బాల హుసేనయ్య, ఫైర్ సిబ్బందిని దుశ్శాలుగా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ, ఏదైనా ప్రమాదం జరిగిందని తెలిసినవెంటనే వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రమాదం జరగకుండా ఆపతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు అందుబాటులో లేకుండా చూడాలన్నారు. ఎల్‌పిజి వాడకం పూర్తి అయిన వెంటనే రేగులేటర్ వాల్వ్ ను ఆపివేయాలన్నారు.. పల్లెల్లో ప్రమాదాన్ని నివారించేందుకు వెళ్లిన అగ్నిమాపక సిబ్బందికి రైతులు నీటి సౌకర్యానికి సహకరించాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళులు అర్పించి, అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది శివయ్య , వేణు , అగ్నిమాపక సిబ్బంది రామయ్య , కృష్ణమూర్తి , సుదర్శన్ రెడ్డి, నాగేశ్వర్, సునీల్ నాయక్, చంద్ర శేఖర్, సాయిబాబా, ఆనంద్ , రాజశేఖర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. **ములకలచెరువు :** ప్రతి ఒక్కరు అగ్నిమాపక నిబంధనలు పాటించాలని అగ్నిమాపక లిడింగ్ ఫైర్మెన్ కృష్ణయ్య, సర్పంచ్ రహ్మాబీ అన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి రవీంద్రారెడ్డి, అగ్నిమాపక సిబ్బంది.గణేష్ కుమార్, వీరభద్రరెడ్డి, సుధాకర్రెడ్డి, అల్లాబక్షు, చలపతి, మనోజక్కుమార్, పాల్గొన్నారు. **పీలేరు:** స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాధికారి డి.సుబ్బారాజు ఆధ్వర్యంలో అగ్నిమాపక స్మారక దినోత్సవాన్ని నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక దుర్గాగ్యాస్ ఏజెన్సీ అధినేత బి.అమరేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అగ్నిప్రమాదంలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందికి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలోగ్యాస్ అజెన్సీ అధినేత బి.అమరేంద్ర నాయక్, అగ్నిమాపక కేంద్రాధికారి డి.సుబ్బారాజు, సిబ్బంది పాల్గొన్నారు.


అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అగ్నిమాపక అధికారులు


గెలుపొందిన విద్యార్థులతో ఎంఇఒ, యూనియన్ నాయకులు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-నందలూరు

అంబేద్కర్ జయంతి సందర్భంగా యుటిఎఫ్ నందలూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సి ఆవరణం లోని నాగిరెడ్డిపల్లె హైస్కూల్లో అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల స్థాయి లో నిర్వహించిన విద్యారంగ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి ఎంఇఒ గంగిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రౌఫ్ బాషా, రమేష్, చంద్ర ఓబుల రెడ్డి, హరినాథ్, కృపా నందం, సుధాకర్, ఎస్‌టి నాయకులు అల్లంఅశోక్ కుమార్, చంద్ర కుమార్, మహేష్, లీలా కృష్ణయ్య, షఫీయుల్ల, నరసింహ రావు, రమణ, శివ ఫణీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్


కుట్టు మిషన్ అందజేస్తున్న రమేష్ నాయుడు

సేవే పరమావధిగా భావించి అడుగులు ముందుకు వేయడం జరుగుతోందని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. లయన్స్ క్లబ్ గవర్నర్ ఎం.జె.ఎఫ్ రామ చంద్ర ప్రకాష్ గుప్త అధికారిక పర్యటనలో భాగంగా శుక్రవారం రాజంపేట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళకు కుట్టుమిషన్ పంపిణీ, సభ్యుల సహకారంతో ఆర్ఎస్ రోడ్డులో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు, సంస్థ కార్యదర్శి దండే రవికుమార్ సహకారంతో మహిళలకు చీరలు పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, అధ్యక్షులు వై.సుబ్రహ్మణ్యం రాజు, కార్యదర్శి దండే రవికుమార్, సభ్యులు శరత్ కుమార్ రాజు, వెంకటసుబ్బయ్య నాయుడు, రామకృష్ణ నాయుడు, శంకర్ రాజు, శంకర్ నాయుడు, నసీరుద్దీన్, రామకృష్ణ నాయుడు, నాగేశ్వర్ చౌదరి, నరసింహారాజు, డాక్టర్ బాలరాజు, డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

రేపు 'గురుకులంలో ప్రవేశానికి పరీక్ష

ప్రజాశక్తి-వేంపల్లె

మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ హరిత శుక్రవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు ఇటీవల ఆన ్లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలి పారు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని నిర్దేశించిన పరీక్ష కేంద్రాలకు హాజ రు కావాలన్నారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఉంటు ందని తెలిపారు. ప్రవేశ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు హల్ టికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫొటో, ప్యాడ్, బ్లూ లేక బ్లాక్ పెన్నులు తీసుకొని 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9000205989లో సంప్రదించాలన్నారు.


ఆవిష్కరణ సభలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండల పరిధిలోని చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, కడప నగర మేయర్ కె సురేష్ బాబు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యానాదయ్య, ఓబులవారిపల్లి వైసిపి మండల కన్వీనర్ టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి, జడ్‌పిటిసి లక్ష్మీ నరసయ్య, మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఎంపిడిఒ సగిలి విజయరావు, తహశీల్దార్ పీర్ మున్నీ, జడ్‌పిటిసి దాసరి పెంచలయ్య,, ఎంపిటిసి దుర్గాప్రసాద్, అట్లూరు మాధవరెడ్డి, ఎంఆర్‌పిఎస్, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో ప్రజలపై భారాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్య ప్రజలపై అన్ని రకాల బాదుడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి చేపట్టిన ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల పరిశీలకులుగా నూతనంగా ఆర్‌జె.వెంకటేష్‌ను మదనపల్లి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ నియమించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి మండలాధ్యక్షులు పుర్రా వెంకటరమణ ఆధ్వర్యంలో అగ్రహారం గ్రామంలోని అగ్రహారం కస్పాలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి యువ నాయకులు దొమ్మలపాటి యశ్వీరాజ్ పాల్గొన్నారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నిత్యవసర ధరలు పెంచడంతో ప్రజలు ఏమి కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ఇప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ చార్జీలు, ఐదుసార్లు బస్సు ఛార్జీలు పెంచిందన్నారు. పెట్రోల్, డీజిల్ పై వాట్ వేసి అధిక ధరలకు ఆంధ్రప్రదేశ్ లో విక్రయిస్తున్నారని, ప్రజలు ఆంధ్రాలో పెట్రోల్, డీజిల్ కొనలేక పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఆస్తి పన్ను, ఇంటి పన్ను, భూమి రిజిస్ట్రేషన్ చార్జీలు విపరీతంగా పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మునిరత్నం, టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, సుధాకర్‌రావు, మల్లికార్జున, లక్ష్మన్న, విజయ్, మురళీమోహన్, రామచంద్ర, జగన్మోహన్ రెడ్డి, సాయి బాబు, వెంకటరమణ, చంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

సులభ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ

ప్రజాశక్తి-నందలూరు

స్థానిక బస్టాండ్ కూడలిలో శుక్రవారం సులభ్ కాంప్లెక్స్‌కు ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులభ్ కాంప్లెక్స్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఈ సులభ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కలీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, వైస్ ఎంపిపి అనుదీప్, మాజీ సర్పంచులు శంకర్‌రెడ్డి, వేల్పుల లక్ష్మీ దేవి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి స్వామి ఎలుమలై, ఎసిపి నాయ కులు పెనుబాల నాగ సుబ్బయ్య, కాకి చంద్ర, ఆర్ముగం విశ్వనాథ్, నడివీధి సుధాకర్, అక్కివెంకట రమణ, బలరాం, ఆకేపాటీ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

టిడిపి రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా రామాపురం మండలం సరస్వతిపల్లి గ్రామానికి చెందిన గడికోట భాస్కర్ రెడ్డిని నియమిస్తూ శుక్రవారం టిడిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నియామక పత్రాన్ని రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. టిడిపికి తాను చేస్తున్న ప్రజాసేవకు ప్రతిఫలంగా రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని గడికోట భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపిని విజయానికి కృషి చేస్తానని చెప్పారు. నాకు ఈ పదవి దక్కేటందుకు సహకరించిన రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ రెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసలు రెడ్డికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బాలయ్య గారి పల్లి పంచాయతీ ఎర్రయ్య గారిపల్లిలో ఉన్న స్థానిక ట్రాన్స్కో కార్యాలయం ఎదుట చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో సంబేపల్లి మండలం వట్టంవాండ్లపల్లె సమీపంలోని కంబెల్ల వాండ్ల పల్లెకు చెందిన గిరిబాబు భార్య సరోజ (34)ఆరోగ్యం సరిలేనందున కలకడలో ఉన్న ప్రయివేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోవడానికి తన బంధువుల ద్విచక్ర వాహనంలో కలకడకు బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో రాయచోటి వైపు నుంచి పీలేరు వైపు వెళ్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనకవైపు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో కూర్చున్న సరోజ జారి లారీ కింద పడినట్లు తెలిపారు. ఆమె తల లారీ టైరు కింద పడడంతో తల పగిలి అక్కడి కక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి ఒక కుమార్తె ఉన్నట్లు వారి బంధువులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. చిన్న వయసులో సరోజ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి బంధువులు ఆర్తనాదాలు అందరిని కంటతడి పెట్టించాయి. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-కురబలకోట

మండలంలోని తెట్టు గ్రామం గట్లమీద ప్రాంతంలోని మూర్తి నాయునిపల్లె పెద్ద హరిజనవాడలో లారీడ్రైవర్ చుక్కా హరినాథ్ (28) శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. బాధితుడి భార్య సంధ్యారాణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. చుక్కా హరినాధ్ లారీ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం కారు బాడుగకు తీసుకున్నారని చెప్పారు. గురువారం సాయంత్రం లారీకి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లారని, అదే రోజు రాత్రి ఏడు గంటల ప్రాంతంలో కారు యజమాని వచ్చి హరినాధ్ ఇంటి వద్ద ఉన్న కారును అతని అనుమతితోనే తీసుకెళ్లాడు. శుక్రవారం ఉదయం చూస్తే ఊరి పక్కనే చింత చెట్టు వద్ద రక్తగాయాలతో శవమై కన్పించి నట్లు తెలిపారు. మృత దేహం పక్కన తీర్ల తీగలు పడి ఉన్నాయి. వీటితో ఉరి వేసుకుని ఉండవచ్చని తొలుత భావించారు. అయితే మృత దేహాన్ని పరిశీలించాక తలకు రక్త గాయాలు కావడం, కుడి చెయ్యి విరిగినట్లు గుర్తించారు. వళ్లంతా రక్తం కన్పిస్తోంది. దీంతో ఎవరైనా హత్య గావించి ఉరి డ్రామా ఆడారా అన్న అనుమానాలకు బలంగా తావిస్తోంది. పోస్టు మార్టం కోసం మృత దేహాన్ని మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేశామని, పోస్టుమార్టం అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుకుమార్ తెలిపారు.